

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
శుక్రవారం 23 మే 2025 పేజీలు 8


## ఎల్బీనగర్ జోన్‌లో

# పర్యటించిన కమిషనర్ ఆర్.వి.కర్ణన్



హైదరాబాద్, మేజర్ న్యూస్( సిటీ ప్రతినిధి ): ఎల్ బి నగర్ జోన్ లో పలు అభివృద్ధి పనులను కమిషనర్ ఆర్ వి కర్ణన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎల్బీనగర్ జోన్ లోని సరూర్ నగర్ సర్కిల్ లో పలు ప్రాంతాలలో పలు పనులు కమీషనర్ . పరిశీలన పరిశీలిస్తూ వెంకటేశ్వర్ కాలనీ కి వెళ్లగా ఆ కాలనీకి చెందిన రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు కమిషనర్ ను కలిసి కాలనీ కి సంబంధించి సమస్యలను వివరించగా వెంటనే పరిష్కరించాలని జోనల్, డిప్యూటీ కమిషనర్ లను ఆదేశించారు. గడ్డిఅన్నారం డివిజన్ లో బాక్స్ డ్రెయిన్ పనులను పరిశీలించి వెంటనే పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వల్లభ్ నగర్ లో వాటర్ లాగింగ్ పాయింట్ ను కమిషనర్ పరిశీలించారు.కమీషనర్ వెంట జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, ఎస్.ఈ అశోక్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు

### వేడుకల్లో పాల్గొన్న పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియాపూర్,మాదాపూర్ డివిజన్ లలోని హనుమాన్ దేవాలయాలలో హనుమాన్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా డివిజన్ లలోని భక్తాంజనేయ స్వామి వారిని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ,కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ లు దర్శించుకొని హనుమాన్ విగ్రహానికి అభిషేకాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ జయంతి ఉత్సవాలలో ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,సాంబశివరావు ,బ్రాఎందరావు, అంకరావు, సత్యం,రామకృష్ణ,వెంకటేష్,రవి ,అప్పలరాజు ఆలయ కమిటీ సభ్యులు మరియు భక్తులు నగర్ కాలనీ అధ్యక్షులు మోహనరావు, మహేశ్వర్ రెడ్డి, ఎఎస్ రావు, కోటి రెడ్డి సురేష్, మోహన్ రెడ్డి, మాణిక్ రెడ్డి, నరేందర్ రెడ్డి, కృష్ణ రెడ్డి, లక్ష్మా రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## వర్షం సమయంలో ప్రజలు

# జాగ్రత్తలు తప్పక పాటించాలి



హైదరాబాద్ మేజర్ న్యూస్:: వర్షం సమయంలో ప్రజలు,ప్రయాణికులు జాగ్రత్తలు తప్పక పాటించాలని,అజాగ్రత్తగా ఉంటే ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంటుందని సంతోష్ నగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ ఆసీఫ్ తెలిపారు.వర్షాలు కురిసే సమయంలో రోడ్స్ లో మాన్ హెుల్స్ లో చెత్త కూరుకుపోయి,వర్షపు నీరు వచ్చి చేరితే మాన్ హెుల్స్ కరాబ్ ఉంటే అందులో పడిపోయే ప్రమాదం ఉందని, ఎప్పటికప్పుడు ప్రజలు,అధికారులు అప్రమత్తంగా ఉంటే ప్రమాదాలు నివారించవచ్చునన్నారు. బుధవారం వర్షం కురిసిన సమయంలో మాన్ హెుల్స్ లో చెత్త చేరకుండా సిబ్బందితో కలసి సంతోష్ నగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ ఆసీఫ్ చర్యలు తీసుకోవడం పట్ల పలువురు ప్రయాణికులు,స్థానికులు ఇన్స్పెక్టర్ అభినందించారు

# కాళేశ్వరంలో ఎంపీ ఈటల రాజేందర్ పుష్కర స్నానం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ గురువారం కాళేశ్వరం సరస్వతీ పుష్కరాల్లో పుష్కర స్నానం చేశారు. ఆయనతో పాటు మల్కాజి గిరికి చెందిన బీజేపీ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు వీకే మహేష్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ధనుంజయ, మేకల మోహన్ యాదవ్, మడిపడిగ జగదీష్ గౌడ్,వెంకటేష్ ముదిరాజ్ తదితరులు పుష్కర స్నానం చేశారు.

# ఒబెన్ పరిశోధన అభివృద్ధి కేంద్రంలో ఎలక్ట్రిక్ మోటార్‌సైకిళ్ల కొత్త శ్రేణి



హైదరాబాద్,మేజర్ న్యూస్: భారతదేశంలోని ప్రముఖ స్వదేశీ పరిశోధన అభివృద్ధి ఆధారిత ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్ తయారీదారు అయినఒబెన్ ఎలక్ట్రిక్ గురువారం తన రెండవ స్వదేశీ ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్ ప్లాట్‌ఫామ్ ఓ 100 పనిచేస్తున్నట్లు ప్రకటించింది. బెంగళూరు లోని ఒబెన్ యొక్క అత్యాధునిక పరిశోధన అభివృద్ధి కేంద్రంలో భావనీకరణ ఇంజనీరింగ్‌తో రూపకల్పన చేయబడిన ఈ కొత్త ప్లాట్‌ఫామ్, భారతదేశపు టూ-వీలర్ మార్కెట్లో 30% ఆక్రమించిన 100సిసి కి సమానమైన మోటార్ సైకిల్ విభాగం లోనికి కంపెనీ యొక్క వ్యూహాత్మక ప్రవేశాన్ని సూచిస్తుంది. భారతదేశంలోని సాధారణ ప్రయాణికుల అవసరాలను తీర్చడానికి గాను, ?1 లక్ష కంటే తక్కువ ధరకే లభించే కొత్త తరం సరసమైన ధర గల ఎలక్ట్రిక్ మోటార్‌సైకిళ్లకు శక్తిని ఇవ్వడానికి ఓ 100 నిర్మించబడింది. స్థాయి పెంపుదల దాని ప్రధాన అంశంగా ఉండటంతో, వేగవంతమైన ఉత్పత్తి సమర్థత తయారీ రాంప్-అప్ కు వీలు కలిగిస్తూ, ఈ ప్లాట్‌ఫామ్ ఒబెన్ ఎలక్ట్రిక్ విస్తృత శ్రేణి ప్రయాణికుల అవసరాలను తీర్చే అధిక-నాణ్యత ఎలక్ట్రిక్ మోటార్‌సైకిళ్లను అందించడానికి అనుమతిస్తుంది. మాడ్యులర్ మరియు బహుముఖ నిర్మాణశైలితో, ఓ100 బహుళ వేరియంట్‌లు, విభిన్న బ్యాటరీ ఐచ్ఛికాలు మరియు విభిన్న కస్టమర్ విభాగాలకు అనుగుణంగా పనితీరు పద్ధతులకు మద్దతునిస్తుంది. మధుమితా అగర్వాల్ వ్యవస్థాపకులు, సీఈఓ, ఒబెన్ ఎలెక్ట్రిక్ ఇలా అన్నారు, "ఒబెన్ ఎలెక్ట్రిక్ వద్ద, మేము వాస్తవ-ప్రపంచపు మొబిలిటీ సవాళ్ళను పరిష్కరించే ఉద్దేశ్యంతో రూపకల్పన చేసి, నిర్మిస్తాము. మా కొత్త ప్లాట్‌ఫామ్, ఓ100 భారతదేశపు రోజువారీ ప్రయాణికుల కోసం రూపొందించబడింది ప్రతి భారతీయుడికీ ఎలక్ట్రిక్ మోటార్‌సైకిళ్లను ఆచరణాత్మక వాస్తవికతగా మార్చడమే లక్ష్యంగా చేసుకుంది. సాంకేతికత అన్నీ స్వదేశంలోనే అభివృద్ధి చేయబడి తయారు చేయబడిన మోటార్, విసియూ ఛార్జర్లతో సహా ఇతర కీలకమైన భాగాలను సద్వినియోగం చేసుకొని, పట్టణ గ్రామీణ భారత దేశంలో విద్యుత్ వాహన స్వీకారమును వేగవంతం చేస్తూ కొత్త తరం ఎలక్ట్రిక్ మోటార్ సైకిళ్ల కోసం మేము ఘనమైన, నిలువైన సమీకృత పునాదిని నిర్మించాము" అన్నారు.

## స్వచ్ఛమైన ప్రేమ కోసం ప్లాటినమ్ లవ్ బ్యాండ్స్ 'ది వెడ్డింగ్ ఎడిషన్'



బంజారాహిల్స్,మేజర్ న్యూస్: ప్లాటినమ్ లవ్ బ్యాండ్స్ 2025 వేసవి వివాహ సీజన్ కోసం 'ది వెడ్డింగ్ ఎడిషన్' పేరుతో ప్రత్యేక కలెక్షన్‌ను ఆవిష్కరించింది. 95% స్వచ్ఛమైన ప్లాటినంతో తయారైన ఈ బ్యాండ్స్ అరుదైన, శాశ్వతమైన ప్రేమకు ప్రతీక. ప్రతి జంట యొక్క ప్రత్యేక ప్రేమ కథను ప్రతిబింబించేలా రూపొందిన ఈ కలెక్షన్‌లో డ్యూయల్ టోన్ బ్యాండ్స్ హృదయాల ఐక్యతను, పునరావృత డిజైన్లు రోజువారీ కట్టుబాటును, జియోమెట్రిక్ డిజైన్లు బలమైన బంధాన్ని, పారలల్ లైన్స్ డిజైన్లు ఉమ్మడి జీవన ప్రయాణాన్ని సూచిస్తాయి. రూ.60,000 నుంచి ప్రారంభమయ్యే ధరలు ప్లాటినమ్, డైమండ్ నాణ్యత ఆధారంగా మారవచ్చు. దేశవ్యాప్తంగా ప్రముఖ ఆభరణాల షోరూమ్‌లలో అందుబాటులో ఉన్న ఈ బ్యాండ్స్, అర్థవంతమైన ప్రేమను జరుపుకునే జంటలకు శాశ్వత ఎంపిక. మరిన్ని వివరాలకు https://platinumdaysoflove.com%/ సందర్శించండి.

# కండ్లు నెత్తి మీద ఉన్నాయా షేక్ అక్బర్ ?




మలక్‌పేట్, మేజర్‌న్యూస్ : నిన్న మొన్న పార్టీలో వచ్చి సీనియర్ లీడర్లను తొక్కుతున్నడని మలక్పేట్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ షేక్ అక్బర్ ఒంటెద్దు పోకడలు మానుకోవాలని ఆ పార్టీ కాంగ్రెస్ పార్టీ లీడర్ షాహిద్ ఖాన్ మరియు మలక్పేట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్ కిషన్ సింగ్ హితువు పలికారు. శాసనసభ ఎన్నికలలో ముందు కాంగ్రెస్ పార్టీ బీఫామ్ తెచ్చుకొని నేనే పెద్ద లీడర్ అని ఫోజులు కొడుతున్న షేక్ అక్బర్ గారికి గుణపాఠం చెప్తామని కాంగ్రెస్ లీడర్లు హెచ్చరించారు.మలక్పేట్ కన్స్టన్సీ లో ఎన్ని డివిజన్ లు ఉన్నాయో? కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్స్ ఎవరు? కార్యకర్తలు ఎవరు? షేక్ అక్బర్ గారికి తెలియదు అని ద్వాజమెత్తరు. సీనియర్ నాయకులు డివిజన్ల అధ్యక్షులకు సమాచారం ఇవ్వకుండా, చంచల్ గూడా లో సమావేశం నిర్వహించడాన్ని ఖండిస్తూ బెస్తవారం ఒక ప్రకటన విడుదల చేశారు. షేక్ అక్బర్ తన సొంత నిర్ణయాలతో పార్టీని భ్రష్టు పట్టిస్తున్నాడని సీనియర్లకు సమాచారం ఇవ్వకుండా పార్టీ కార్యక్రమాలు నిర్వహించడం పద్ధతి కాదని మలక్పేట్ ఇన్చార్జి బాధ్యతలు చెకోలేకర్ శ్రీనివాస్ కి అప్పగించాలని షాహిద్ ఖాన్, కిషన్ సింగ్ డిమాండ్ చేశారు. మలక్పేట్ కాంగ్రెస్ పార్టీలో గ్రూపులకు తెర లేపడంలో విభేదాలు తరస్థాయికి చేరుకున్నయన్నారు. గ్రూప్ రాజకీయాలు చేయడంలో షేక్ అక్బర్ కింగ్ మేకర్ అని షహీద్ ఖాన్, కిషన్ సింగ్ ధ్వజమెత్తారు.

# క్రమం తప్పకుండా...ప్రతి బుధవారం దోమల నివారణకు ఫాగింగ్

## కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్


మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలు, బస్తీలలో క్రమం తప్పకుండా ఇకనుంచి ప్రతి బుధవా రం దోమల నివారణకు ఫాగింగ్ నిర్వహిం చాలని కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ ఆదేశించారు. బుధవారం సాయం త్రం ఏఈ వనజ, సర్కిల్ ఫాగింగ్ ఇంచార్జ్ నజీర్ తో కలిసి మౌలాలి సంతోషి మానగర్ లో దోమల నివారణకు చేపట్టిన ఫాగింగ్ పనులను కార్పొరేటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..మల్కాజి గిరి సర్కిల్ లోని ఆరు డివిజన్లో ప్రతిరోజు ఒక డివిజన్ లో ఫాగింగ్ చేస్తున్నారని చెప్పారు. సర్కిల్ లో ఉన్న ఫాగింగ్ మెషిన్లన్నీ ఆ డివిజన్ లోని అన్ని కాలనీలలో ఫాగింగ్ చేయబడతాయని తెలిపారు. జిహెచ్ఎంసి హెడ్ ఆఫీస్ తీసుకున్న ఈ నిర్ణయాన్ని కార్పొ రేటర్ హర్షం వ్యక్తం చేశారు.మొదట మౌలాలి లోనే ఫాగింగ్ కార్యక్రమం ప్రారంభించటం పట్ల ఆమె సంతోషం వెలిబుచ్చారు. మౌలాలి లోని 25 కాలనీలలో ఈ ఫ్యాగింగ్ ప్రక్రియ కొనసాగటం విశేషం.



# శంఖేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన కార్పొరేటర్



హైదరాబాద్ మేజర్ న్యూస్ ::ఐ ఎస్ సదన్ డివిజన్లో శ్రీ శంఖేశ్వర స్వామి ఆలయంలో హనుమాన్ జన్మోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు, హెూమం కార్యక్రమాలు స్థానిక కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్ రెడ్డి పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజల సందర్భంగా భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేసినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.



బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,నాచారం డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు అంపాల పద్మారెడ్డి దశదిన కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావని మణిపాల్ రెడ్డి హాజరై మృతుని చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. వారి కుటుంబాన్ని పరామర్శించి, తన సానుభూతి తెలిపారు

**-కాప్రా, మేజర్ న్యూస్**



హనుమాన్ జయంతిని పురస్కరించుకొని గురువారం మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ లోని మంగాపురం వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆంజనేయ స్వామికి కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ ప్రజలపై ఆంజనేయ స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు.నాయకులు వంజరి ప్రవీణ్ , బాలరాజు, మూర్తి, మురళి చారి, శ్రీనివాస్, రాజేష్ లు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. **-కాప్రా, మేజర్ న్యూస్**



జీటీఎస్ ఆలయ కొత్త పునరుద్ధరణ కమిటీ ని ఏర్పాటు చేశారు. కమిటీ సభ్యులు గా మంజుల యాదవ్, రేణుక, .వివిఎన్ చౌదరి, కృాఎష్ణ స్వామి. శ్రీను, సత్యనార్యణ, రమేష్ రెడ్డి ని నియమించారు. నూతన సభ్యులు ఆంధ్రు ఆలయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం లో పూజలు నిర్వహించి ఆలయ కొత్త పునరుద్ధరణ కమిటీ ని జూబ్లీహిల్స్ కంటెస్టెడ్ ఎంఎల్ఏ వి.నవీన్ యాదవ్ అభినందించారు. **జూబ్లీహిల్స్/ మేజర్ న్యూస్**

## మాస్టర్ డిగ్రీ పొందిన కొలన్ బాంధవి రెడ్డికీ

### అభినందనలు తెలిపిన బిజెపి సీనియర్ నాయకుడు కోలన్ శంకర్ రెడ్డి

బాలాపూర్ మేజర్ న్యూస్(మే 22): భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మాజీ సింగిల్ విండో చైర్మన్ కొలన్ శంకర్ రెడ్డి కుమార్తె కే ఎం ఐ టి లో బీటెక్ పట్టా పొందినందుకు కోలన్ భాంధవి రెడ్డిని అభినందించారు. కొలన్ బాంధవీ రెడ్డి కే ఎం ఐ టిలో బీటెక్ పూర్తి చేసి ఉన్నత విద్య కోసం అమెరికా దేశం వెళ్లి న్యూ జెర్సీ రాష్ట్రంలోని స్టీవెన్స్ యూనివర్సిటీలో మాస్టర్ పూర్తిచేసే పట్టా పొందిన సందర్భంగా భాగ్య లక్ష్మిరెడ్డి ( వినాయక లడ్డు గ్రహీత ) కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కొలన్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ... తమ కుమార్తె ఎంఎస్ పట్టా పొందిన సందర్భంగా సాధారణ వ్యవసాయ కుటుంబంలో జన్మించి అంచెలంచెలుగా ఉన్నత శిఖరాలను అధిరోహించుటకు బంధుమిత్రులు దేవుడి ఆశీస్సులతో ముందుకు సాగాలని కోరుకుంటూ భగవంతుడి ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలని కోరుకున్నారు.

# వైదేహినగర్ పార్క్‌లో ఓపెన్ జిమ్‌ను ప్రారంభించిన కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని వైదేహినగర్ కాలనీ అభివృద్ధిలో భాగంగా కాలనీలోని స్వామి వివేకానంద పార్క్‌లో 10 లక్షల రూపాయల నిధులతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను స్థానిక కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా జిమ్ పరికరాలను కాలనీ పార్కులో ఏర్పాటు చేసినందుకు కార్పోరేటర్‌కు కాలనీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా నిరంతరం ప్రజల మద్యలో ఉంటు సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తున్నానని ఈ సందర్భంగా కాలనీ వాసులు ఏర్పాటు చేసిన సమావేశంలో కార్పోరేటర్ లచ్చిరెడ్డి తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం జిహెచ్ఎంసి నిధులే కాకుండా అవసరమున్న చోట తన సొంత నిధులతో సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నానన్నారు. అందులో భాగంగా కాలనీ వాసుల కోరికమేరకు వైదేహినగర్ సీనియర్ సిటిజన్స్ కొరకు తన సొంత నిధులు 50 వేల రూపాయలను అసోసియేషన్ అభివృద్ధి కొరకు అధ్యక్షులు సిహెచ్. మల్లేశం, కోశాధికారి జయరామశర్మలకు కార్పోరేటర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు దామోదర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సిహెచ్ వెంకటేశ్వర్లు, జై కిషన్‌రావు, శివరాంప్రసాద్, నామకోటేష్, నరసింహరెడ్డి, జంగారెడ్డి, సురేష్, సుజాత, డాక్టర్ రాజగోపాల్, అచ్చయ్య, సీనియర్ సిటిజన్ వైదేహినగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సిహెచ్. మల్లేశం, వెంకటేశ్వర్‌రావు, జై రాంశర్మ, రామన్‌చౌదరి, అప్పారావు, నాయకులు సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పరాక్రమానికి, విజయానికి ప్రతిరూపం... 'ఆంజనేయుడు'






మల్కాజిగిరి, మేజర్ న్యూస్: పరాక్రమానికి, విజయానికి ప్రతిరూపం ఆంజనేయుడు అని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ ఊరపల్లి శ్రవణ్ కుమార్, బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొమ్మాటి సంతోష్ కుమా ర్ అన్నారు. గురువారం మల్కాజిగిరి డివి జన్ పరిధిలోని సఫిల్‌గూడా కృపా కాంప్లెక్స్ వద్ద సంజీవ్, ప్రశాంత్, రాజుయాదవ్ సంయు క్త ఆధ్వర్యంలో నిర్వహించిన హనుమాన్ జయంతి కార్యక్రమానికి వారు హాజరైనారు. ఈ సందర్భంగా వారు హనుమాన్ చిత్ర పటా నికి పూలమాల వేసి, ప్రత్యేక పూజలో పాల్గొ న్నారు. భక్తులకు అన్న ప్రసాద వితరణ గావించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ...ఎక్కడైతే శ్రీరామ నామ స్మరణ వినిపిస్తోందో, ఎక్కడైతే ఆంజనేయుడుని భక్తితో పూజిస్తారో అక్కడ అంతా మంచే జరుగుతుందన్నారు. ప్రజలు అందరూ సంతోషంగా ఉంటారని తెలిపారు. శ్రీ సీతా రామ ఆంజనేయ ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. హనుమం తుని పవిత్ర తేజస్వితో మీ జీవితమంతా ధైర్యంగా, ఆయురారోగ్యాలతో, సుఖసంతో షాలతో విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షిస్తూ, భక్తులకు హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయ కులు నందుయాదవ్, శ్రీకాంత్ ముదిరాజ్, ఉడుత నవీన్, మురళి గౌడ్, చిరంజీవి, శర్మ, ప్రభాకర్ గౌడ్, ప్రసన్న, వీరేష్ యాదవ్, కుమార్, ఆనంద్, సుహాసిని, తిరుమల దేవి, మురళి, రాచకొండ మహేష్, శ్రీనివాస్, వెంకట్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కుషాయిగూడ ఏసీపీగా వై. వెంకట్ రెడ్డి బాధ్యతలు స్వీకరణ...




కాప్రా, మేజర్ న్యూస్: కుషాయిగూడ నూతన ఏసీపీగా వై . వెంకట్ రెడ్డి గురువారం బాధ్య తలు స్వీకరిం చారు. బదిలీల్లో బాగంగా ఇక్కడ పనిచేస్తున్న మహేష్ డిజిపీ కార్యాల యానికి, గద్వల్ డీఎస్పీగా పనిచేస్తున్న వై. వెంకట్ రెడ్డిని కుషాయి గూడ ఏసీపీగా బదిలీ అయ్యారు. గతంలో వివిధ హెూదాల్లో సమర్ధ వంతంగా విధులు నిర్వర్తించిన వై. వెంకట్ రెడ్డి, కుషాయిగూడ ఏసీపీగా బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

# బాలోత్సవం...!





ముషీరాబాద్ మేజర్ న్యూస్ :బాలోత్సవం సమ్మర్ క్యాంపు 15 రోజులపాటు ఎస్వీకే లో నిర్వహించారు.ముగింపు వేడుకల్లో బాలల ఆటాపాట అలరించింది .సోమయ్య కే.సుజావతి గోపాల్ మాస్టర్ భూపాతి వెంకటేశ్వర్లు నిర్వాహకులు పాల్గొని బాలల ప్రతిభను అభినందించారు.

## యూత్ కాంగ్రెస్ సంవిధాన్ లీడర్‌షిప్‌లో పాల్గొన్న అనీష్ గంగపుత్ర



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి మూడు రోజుల సంవిధాన్ లీడర్షిప్ ప్రోగ్రామ్ ను యూత్ కాంగ్రెస్ ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. గురువారం కీసరలో నీ బాలవికాస్ సెంటర్లో ఖైరతాబాద్ డిస్టిక్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు హరిధర్, ఉపాధ్యక్షుడు సంతోష్, ఖైరతాబాద్ అసెంబ్లీ అధ్యక్షుడు వినోద్ నాయక్ లతో కలిసి ఖైరతాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అనీష్ గంగపుత్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా అనీష్ గంగపుత్ర మాట్లాడుతూ.. రాజ్యాంగ రక్షణలో యూత్ కాంగ్రెస్, రాహుల్ గాంధీ ఆశయాలకు అనుగుణంగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జెక్కిడి శివ చరణ్ రెడ్డి సారధ్యంలో ముందుకు వెళ్లాలన్నారు. బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని నిర్మూలించి మనువాద సిద్ధాంతాలతో సమాజాన్ని విభజించేందుకు చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకోవాలన్నారు. సమాజంలోని అసమానతులను తొలగించేందుకు గత జనవరిలో కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ ప్రారంభించిన వైట్ టీ షర్ట్ ఉద్యమంలో యువత విశేషంగా పాల్గొనాలన్నారు. ఈ ఉద్యమం ద్వారా నరేంద్ర మోడీ పెంచి పోషిస్తున్న కార్పోరేట్ శక్తులకు అడ్డుకట్ట వేయవచ్చని అన్నారు. వీరి పాలనలో సమాజంలో పేదలు, ధనికుల మధ్య అంతరాలు మరింతగా పెరిగిపోతున్నాయన్నారు. ఇటువంటి విభేదాలు లేకుండా యూనిఫామ్ వైట్ టీ షర్ట్ ఉద్యమం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలంతా ఒక్కటే అనే భావనను చాటి చెప్పేందుకు ప్రయత్నిస్తుందని అన్నారు. ఈ ఉద్యమంలో యువత విశేషంగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చినారు. మరో రెండు రోజులు జరిగే సంవిధాన్ లీడర్షిప్ ప్రోగ్రాంలో యూత్ కాంగ్రెస్ నేతలు విశేషంగా పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.

# సహస్ర లింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి



కాప్రా, మేజర్ న్యూస్:హనుమాన్ జయంతి సందర్భంగా గురువారం ఇసీఐఎల్ కమలానగర్ సహస్ర లింగేశ్వర స్వామి దేవాలయంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉప్పల్ నియోజకవర్గ ప్రజలపై ఆంజనేయస్వామి దయ ఉండాలని ఆయన కోరుకు న్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంజిరెడ్డి, డివిజన్ అధ్యక్షులు కాశెట్టి ప్రసాద్, సింగిరెడ్డి ధన్పాల్ రెడ్డి, సీతరామ్ రెడ్డి, పాకాల రాజు, అల్లూరయ్య, మల్లారెడ్డి, విట్టల్ నాయక్,దేవాలయ కమిటీ సభ్యులు భూపాల్ రెడ్డి, సుంకు శ్రీకాంత్ రెడ్డి , భవానీ, విష్ణు, శివ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ నిరు పేదలకు వరం

## బీఆర్ఎస్ నాయకులు నేమూరి మహేష్ గౌడ్



కాప్రా, మేజర్ న్యూస్: సీఎంఆర్ఎఫ్ నిరు పేదలకు వరమని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నేమూరి మహేష్ గౌడ్ అన్నారు. గురువారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కుషాయిగూడ సాయినగర్ కి చెందిన తోట దేవేందర్ కి సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన 28,500 రూపాయల చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎంఆర్ఎఫ్ ద్వారా అనేక మందికి మెరుగైన వైద్య చికిత్స పొందుతున్నారని తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న పేదలు సీఎంఆర్ఎఫ్ ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

### గ్రాండ్ మాస్టర్స్ ప్రజ్ఞానంద, వైశాలి భాగస్వామ్యంతో..

# క్లాస్‌మేట్ 'ఎడ్యుగేమ్స్ ఇన్ఫినిటీ' ప్రారంభం



హైదరాబాద్, మేజర్ న్యూస్: విద్యార్థులలో పదునైన ఆలోచనలు రేకెత్తించడమే లక్ష్యంగా గ్రాండ్ మాస్టర్స్ ప్రజ్ఞానంద, వైశాలి భాగస్వామ్యంతో దేశంలో ప్రముఖ నోటుబుక్, స్టేషనరీ బ్రాండ్ క్లాస్‌మేట్ 'ఎడ్యుగేమ్స్ ఇన్ఫినిటీ'ని ప్రారంభించింది. ఈనెల 24వ తేదీ నుంచి 30 నగరాలలో దీని కోసం ప్రచారం చేయనున్నారు. ఈ ప్రచారంలో గ్రాండ్ మాస్టర్స్ ఇద్దరూ పాల్గొంటున్నారు. ఈ పోటీలో పాల్గొనే వారు హాంగ్‌కాంగ్ డిస్నీల్యాండ్ సందర్శించే అవకాశంతో పాటు ప్రతిరోజూ వీఆర్ హెడ్‌సెట్‌తో సహా ఎన్నో ఉత్తేజకరమైన బహుమతులు గెలుచుకునే అవకాశం కలదు. విద్యార్థులు ప్రతి రోజు ప్రపంచ ప్రఖ్యాత చెస్ గ్రాండ్ మాస్టర్లతో కలిసి ఎడ్యుగేమ్స్ ఇన్ఫినిటీ ఆడవచ్చు. ఈ సందర్భంగా గ్రాండ్ మాస్టర్ ఆర్ ప్రగ్యానంద మాట్లాడుతూ క్లాస్‌మేట్ 'ఎడ్యుగేమ్స్ ఇన్ఫినిటీ' కేవలం ఆట మాత్రమే కాదని, మన మైండ్‌ను ట్రెయిన్ చేసుకునే సరదా, సమర్ధవంతమైన ఒక మార్గమన్నారు. ప్రతిరోజూ ఒక కొత్త పజిల్‌ను ఛాలెంజ్ చేయడం, విద్యార్థులు తమను తాము ఎలా పరీక్షించుకుంటారో చూడడం అనేది ఎంతో ఆసక్తిని రేకెత్తించే అంశమన్నారు. ఈ సందర్భంగా గ్రాండ్ మాస్టర్ ఆర్ వైశాలి మాట్లాడుతూ చిన్నప్పుడు ఇంట్లో పజిల్స్ ఆడుతూ పెరిగామన్నారు. ఈ గ్రాండ్ మాస్టర్స్ తల్లిదండ్రులు మాట్లాడుతూ మా పిల్లల చిన్నప్పుడు ప్రతిరోజూ పజిల్స్, బ్రెయిన్ గేమ్స్ ఆడమని ప్రోత్సహించేవాళ్లం అన్నారు..ఈ సందర్భంగా ఐటీసీ లిమిటెడ్‌కి చెందిన ఎడ్యుకేషన్ అండ్ స్టేషనరీ ప్రొడక్ట్స్ బిజినెస్ డివిజన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ వికాస్ గుప్తా మాట్లాడుతూ నేర్చుకోవడం ఒక ఆనందకరమైన ప్రక్రియ కావాలన్నారు.. ప్రతిరోజూ మెటా క్వెస్ట్ వీఆర్ హెడ్‌సెట్ వంటి ఆకర్షణీయ బహుమతులను గెలుచుకునే అవకాశం కలదన్నారు. ఫైనల్‌గా హాంగ్‌కాంగ్ డిస్నీల్యాండ్ సందర్శించవచ్చన్నారు.

# ప్రజాస్వామ్య రక్షణే జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ లక్ష్యం



చందానగర్,మేజర్ న్యూస్ : రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యమని, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బావు, జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి పిలువునిచ్చినట్లు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా గురువారం వి జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో జై బావు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో ఓబీసీ చైర్మన్ జేరిపేటి జైపాల్,రంగారెడ్డి జిల్లా మహిళ డిసిసి అధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్,జై బావు జై భీమ్ జై సంవిధన్ అబ్జర్వర్ రమేష్ గుప్త గారు,కాంగ్రెస్ పార్టీ సభ్యులు కలిసి పాల్గొన్నారు పాదయాత్ర నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ మన దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. నేడు పేద, బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని, ప్రధానికి పేద ప్రజల కంటే బడాబాబులు ముఖ్యమన్నారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, అంబేద్కర్, గాంధీ, పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథమన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా అంబెద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానించార న్నారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కార్డినేటర్ రఘునందన్ రెడ్డి,టీపీసీసీ లేబర్ సెల్ ఉపాధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి,శేరిలి ంగంపల్లి మైనారిటీ చైర్మన్ అజీమ్,మాజీ కౌన్సిలర్ రఘుపతి రెడ్డి,రవీందర్ రావు,నియోజకవర్గ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు,మహిపల్ యాదవ్,మిరియాల రాఘవ రావు,లక్ష్మీనారాయణ గౌడ్,వీరేందర్ గౌడ్,కట్ల శేఖర్ రెడ్డి,విరేశం గౌడ్,ఉరిటీ వెంకట్ రావు,డివిజన్ అధ్యక్షులు అలీ,బాప్పక యాదగిరి,మారేలా శ్రీనివాస్,డిసిసి నాయకులు ఉపాధ్యక్షులు విజయభాస్కర్ రెడ్డి,సురేష్ గౌడ్,రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీ అభిషేక్ గౌడ్,ఏకాంత్ గౌడ్,విక్రమ్, పట్వారీ శశిధర్,కార్తిక్ గౌడ్,గఫూర్, యాలమంచి ఉదయ్ కిరణ్,జవీద్,గౌస్,సత్య రెడ్డి,భరత్, రామచందర్,కిట్టు,నందు,గోపాల్ గౌడ్,సంగమేష్, మునఫ్ ఖాన్,రాము, రెహ్మాన్,ఆయాజ్ ఖాన్,యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీహరి గౌడ్,నితిన్ గౌడ్,నరేం దర్ ముదిరాజ్, దుర్గేష్,సాయి కిషోర్, ప్రవీణ్,నందు,దిలీప్,నర్సింగ్ రావు,సుస్మిత ,రంగా రెడ్డి జిల్లా డిసిసి ఉపద్యక్షురాలు కల్పన ఏకాంత్ గౌడ్,శేరిలింగంపల్లి మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు చంద్రిక,బ్లాక్ అధ్యక్షులు భాగ్యలక్ష్మి, శ్రీదేవి, పార్వతి, లక్ష్మీ,,జయ,సుస్మిత, కవిత,శాంత, లలిత,దివ్య,అరుణ యాదవ్,కృాఎష్ణ కుమారి,కృా ఎష్ణ వేణి, లక్ష్మీ దేవి,మేరీ,లోకేశ్వరి, నాగలక్ష్మి, యోగేశ్వరి,లీల, జాబినా,సారా ఖాన్,తన్వీర్ బేగం,శ్రీజ రెడ్డి,అనిత,పార్వతి,కృాఎష్ణ వేణి తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 28న ఢిల్లీలో పీవీ మెమోరియల్ అవార్డ్ ప్రదానం




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : మాజీ ప్రధాని, ఆర్థిక సంస్కర్త దివంగత పీ.వీ.నరసింహారావు దేశానికి చేసిన సేవలు, కార్యక్రమాలు, విధానాలను ప్రతి ఒక్కరికీ తెలియజేయాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదని పలువురు వక్తలు పేర్కొన్నారు. పీ.వీ.నరసింహారావు మెమోరియల్ ఫౌండేషన్ ప్రధానకార్యదర్శి మాదంశెట్టి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో జూన్ 28న న్యూఢిల్లీలోని జరిగే పీ.వీ. నరసింహారావు మెమోరియల్ అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమ పోస్టర్, యూట్యూబ్ చానల్ ను గురువారం సురవరం ప్రతాపరెడ్డి ఆడిటోరియ ంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పీవీ.నరసి ంహారావు సోదరుడు పీవీ మనోహర్ రావు, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ రాజకీయ సలహా దారు సంజయా బారు, రాజ్యసభ సభ్యుడు సురేశ్ రెడ్డి, మాజీ డీజీపీ హెచ్.జె.దొర, సీనియర్ సంపాదకులు కె.రామచంద్రమూర్తి, ఆర్టీఏ మాజీ కమిషనర్ విజయ్ బాబు లు విచ్చేసి పీవీ నరసింహారావు చిత్రపటానికి నివాళులు అర్పించి మాట్లాడారు. బడ్జెట్లో అధిక నిధులు కేటాయించి గ్రామీణ వ్యవస్థను బలోపేతం చేసిన మహనీయుడు పీవీ అని కొనియాడారు. పీవీ చరిత్రను ఇతర ప్రాంతాలకు విస్తరింపజేయాలని సూచించారు. పీవీ. జ్ఞాపకాలను, ఆయన సేవలను నిరంతరం ప్రజల్లోకి తీసుకెళ్తున్న ఆయన శిష్యుడు అనిల్ కుమార్ అభినందనీయుడని ప్రశంసించారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడు తూ..పీ.వీ.నరసింహారావు స్మారక అవార్డును మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహరీ వాజ్పేయికి ప్రకటించామని, దానిని బీజేపీ జాతీయ మాజీ అధ్యక్షుడు, పద్మ విభూషణ్ డా. మురళీ మనోహర్ జోషికి అందజేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు అడ్వకేట్ శ్రీకర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# జిటిఎస్ టెంపుల్‌లో ఘనంగా హనుమాన్ జయంతి

## ప్రత్యేక పూజల్లో పాల్గొన్న రవిశేఖర్ రెడ్డి దంపతులు



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరిం చుకుని గురువారం జిటిఎస్ టెంపుల్‌లో పాఠశాల విద్యాశాఖ సమగ్ర శిక్ష డైరెక్టర్ పి.రాధారెడ్డి, డాక్టర్ రవిశేఖర్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు రాధారెడ్డి, రవిశేఖర్‌రెడ్డి దంపతులకు స్వాగతం పలికారు. వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య ఆంజనేయ స్వామికి ఇష్టమైన వడమాల, తమలపాకులు, స్వీట్స్, పండ్లు సమర్పించారు. కార్యసిద్ధికి ప్రతీక సంకట మోచకుడు హనుమాన్ అనుగ్రహం ఉండాలని వేదపండితులు దంపతులను ఘనంగా సన్మానించి ఆశీర్వాదించారు. కార్యక్రమములో ఆలయ మాజీ చైర్మన్ శ్రీరామ్ మూర్తి, వేదపండితులు లక్ష్మణ స్వామి బృందం, జగదీశ్, నాగరాజు, భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎసిపి రవి కిరణ్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపిన మధుసూదన్ రెడ్డి

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి ఏసీపీగా రవికిరణ్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా శక్తి పురం పారిశ్రామిక వాడ సంఘం సభ్యులు బండి.మధుసూదన రెడ్డి, శీరం జగ్గారావు, మహదేవయ్య, కొండారెడ్డి లు ఏసీపీనీ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎసిపి రవికిరణ్ రెడ్డి మాట్లాడుతూ.. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా తనను సంప్రదించవచ్చని చెప్పారు. ప్రజలతో మమేకమై ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థను కాపాడుతానన్నారు.




# అందాల పోటీలు వ్యాపార పోటీలుగా మారాయి

## మంజీర రచయితల సంఘం అధ్యక్షులు రంగాచారి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అందాల పోటీలు వ్యాపార పోటీలు గా మారాయని మంజీరా రచయితల సంఘం అధ్యక్షుడు రంగాచారి అన్నారు. గురువారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో జరిగిన సదస్సులు వక్తలు మాట్లాడుతూ.. పాలకుల భుజస్కంధాలపై అందాల పోటీలు నిర్వహిస్తున్నారు అని తెలిపారు.రైతులు ఆరుతడి పంట నర్షానికి తడిసిన ప్రభుత్వం పట్టించుకోవడం లేదనీ ఆందోళన వ్యక్తం చేశారు.రైతులు ధాన్యం కొనండి అని చెప్పిన పట్టించుకోవడం లేదన్నారు.ప్రైవేట్ పాఠశాలలు మూతపడే పరిస్థితి వచ్చింది.దేశంలో ఎక్కడ లేకుండా మా దగ్గరే జరుగుతున్నాయని అందాల పోటీలు పై ప్రభుత్వం ప్రగల్భాలు పలుకుతుందనీ చెప్పారు.మంజీర రచయితల సంఘం ద్వారా నిరసన వారు నిరసన వ్యక్తం చేశారు.అందాల పోటీలు మంచివి కావని ఆడపడుచులను అవమాన అరిచినట్టు అని పేర్కొన్నారు.

# సమస్యలపై ఆరా తీసిన కార్పొరేటర్




హయత్ నగర్, మేజర్ న్యూస్: మార్నింగ్ వాక్ లో భాగంగా జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి కాలనీలో పర్యటించి సమస్యలపై ఆరా తీశారు. గురువారం ఉదయం డివిజన్ పరిధిలోని హయత్ నగర్ ప్రాంతంలో సీరియల్స్ కాలనీలో కాలనీ సంక్షేమ సంఘం సభ్యులతో కలిసి కాలనీలో పర్యటించారు. సందర్భంగా స్థానికులను కలిసి సమస్యలపై ఆరా తీశారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు రవీందర్ రెడ్డి, శ్రీను, సర్వేశ్వర్ చారి, శంకర్ గౌడ్, ఆనంద్ రెడ్డి, బాల్రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు



హయత్ నగర్, మేజర్ న్యూస్: హనుమాన్ జయంతి సందర్భంగా మనసురా బాద్ డివిజన్ ఆటోనగర్ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# హైదర్ నగర్ డివిజన్‌ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా : కార్పొరేటర్ శ్రీనివాసరావు




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : అభివృద్ధి పనుల్లో జాప్యం లేకుండా త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీనివాసరావు అధికారులకు సూచించారు. హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని జల వాయు విహార్ కాలనీ లో సుమారు 50.00 లక్షల రూపాయల అంచనా వ్యయంలో భాగంగా అబ్దుల్ కలాం పార్కు రోడ్డు లో నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం కాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పరిశీలించారు. ఈ సందర్భంగా నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ డివిజన్ లో అత్యవసరం ఉన్న చోట, నిత్యం సమస్యలతో ఉన్న ప్రాంతలలో ప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని తెలియచేశారు. కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ ,కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని పేర్కొన్నారు. అలానే అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా హైదర్ నగర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి డివిజన్గా తీర్చిదితామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్, కాలనీ అసోసియేషన్ సభ్యులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# డివైడర్ వలనే షాపుల్లోకి వర్షపు నీరు

## కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :చంపపేట్ డివిజన్ పరిధిలో నిన్న రాత్రి కురిసిన భారీ వర్షానికి చంపాపేట్ లోని ప్రధాన రోడ్డుపై ఉన్న షాపుల్లోకి చేరిన వర్షపు నీరు.విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని పలు షాపులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షానికి లోతట్టు ప్రాంతమైనటువంటి డిమార్ట్ ఎదురుగా రెడ్డి కాలనీలోకి వర్షపునీరు ప్రవహిస్తూ మురికి కాలువ గుండా వర్షపు నీరు వెళ్ళేది. కానీ ప్రస్తుతం డివైడర్ వేసి దానిపై గ్రిల్స్ వేశారు అధికారులు. వర్షపు నీరు ప్రవహించేందుకు ఇలాంటి పైప్ లైన్లు వెయ్యలేదు. దీంతో భారీ వర్షం రావడంతో నీళ్లు వెళ్ళేందుకు దారి లేక షాపుల్లోకి వర్షం నీరు చేరుకుంది. కాగా అధికారులతో వెంటనే ఫోన్లో మాట్లాడి 24 గంటల సమయంలో సమస్య పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పాశం శ్రీశైలం, శేఖర్ గౌడ్, అంజి తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :హనుమాన్ జయంతి పురస్కరించుకొని వివేక్ నగర్ హనుమాన్ టెంపుల్ లో ప్రత్యేక పూజలు పాల్గొన్న ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠా గోపాల్, యువ నాయకుడు ముఠా జై సింహ, డివిజన్ అధ్యక్షుడు ఎం రాకేష్ కుమార్, ఎం. ప్రభాకర్, ఆలయ చైర్మన్ జానకి సుధాకర్, రాంనగర్ డివిజన్ అధ్యక్షుడు శంకర్ ముదిరాజ్, పోతుల శ్రీకాంత్, పూన్న సత్యనారాయణ, శ్రీధర్ రెడ్డి, ముచ్చకుర్తి పద్మ, సుధాకర్ గుప్తా, రవి యాదవ్, వల్లాల శ్రీనివాస్ యాదవ్, ఆర్ మోజెస్ , ఆలయ ధర్మకర్తలు, ఈవో దేవనాదం, ఆలయ అర్చకులు బుగ్గ లక్ష్మీపతి శర్మ, కందల వెంకటాద్రి, కృష్ణమూర్తి, దీక్షితులు పెద్ద ఎత్తున మహిళా భక్తులు పాల్గొన్నారు.

## భ్రమరాంబికానగర్ లో రోడ్డు, యుజీడీ పనులు ప్రారంభం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని భ్రమరాంబికానగర్, ఆనందబాగ్ అష్ట భుజాదేవి అమ్మవారి దేవా లయం వద్ద 59 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు, భూగర్భ డ్రైనేజీ పనులను గురువారం కార్పొరేటర్ శ్రవణ్ కుమార్ శంకుస్థాపన చేశా రు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ... కాలనీ వాసుల వినతి మేరకు సీసీ రోడ్డు, యుజీడీ పనులు చేపడుతున్నానని చెప్పా రు. ప్రత్యేక అనుమతులతో వాటర్ వర్క్స్, జి.హెచ్.ఎం.సి నుండి భూగర్భ డ్రైనేజీ నిర్మాణానికి నిధులు తీసుకొచ్చానని ఆయన తెలిపారు. ఇందుకు సహకరించిన గ్రేటర్ మాజీ కమిషనర్ ఇలాంబర్తికి కార్పొరేటర్ శ్రవణ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ నవీన్, రమేష్,గిరి, కాలనీ వాసులు శ్రీనివాస్, సుధా కర్, అనంత్,నాని, నర్సింహా,రంగనాథన్, లీలావతి, రవి, జైకృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పులిహోర పంపిణీ




ముషీరాబాద్ మేజర్ న్యూస్ : శ్రీ సత్యసాయి సేవా సమితి విద్యానగర్ ఆధ్వర్యంలో రాంనగర్ లో హనుమాన్ జయంతి సందర్భంగా పులిహోరా కేసరి పంపిణి చేశారు. మూర్తి సీ.బ్రహ్మం ప్రసాద్ మురలీధర్ రవీంద్రనాథ్ రాములు రాజేష్ కృష్ణ రెడ్డి సుధాకర్ గుప్త లు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# ట్రక్ డ్రైవర్ల కోసం కంటి వైద్య శిబిరం

## - ఈ ఉచిత శిబిరంలో డ్రైవర్లకు కంటి పరీక్షలు




హైదరాబాద్, మేజర్ న్యూస్: భారతీయ రవాణా వ్యవస్థను బలోపేతం చేయాలన్న లక్ష్యంతో ట్రక్స్అప్ ఆధ్వర్యంలో ట్రక్ డ్రైవర్ల కోసం హైదరాబాద్‌లో ఉచితంగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఇది హైదరాబాద్ లారీ సప్లయర్స్ అసోసియేషన్ సహకారంతో జరిగింది. ఈ శిబిరంలో అనేక మంది డ్రైవర్లు పరీక్షలు చేయించుకున్నారు. పోషకాహార ఫుడ్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్ లారీ సప్లయర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పీ శ్రీనివాస్ మాట్లాడుతూ ట్రక్ డ్రైవర్లతో పాటు ఈ రంగంలో ఉన్న వారందరికి కంటి ఆరోగ్యంపై అవగాహన కల్పించడమే లక్ష్యమన్నారు. ఈ సందర్భంగా ట్రక్స్‌హబ్ బిజినెస్ హెడ్ వాహిద్ రజా మాట్లాడుతూ ట్రక్స్‌హబ్ ను పరిచయం చేయడం మాకు చాలా ఆనందంగా ఉందన్నారు. ఇది ట్రక్కింగ్ రంగాన్ని పూర్తిగా మార్చడానికి రూపొందించిన విప్లవాత్మక మార్కెట్ ప్లాట్‌ఫారమ్ అన్నారు. ఈ మార్కెట్ వేగంగా పెరుగుతున్న ఈ సమయంలో విశ్వసనీయమైన ట్రక్ లావాదేవీలకు పారదర్శకత వ్యవస్థను తీసుకు వస్తుందన్నారు. ట్రక్స్అప్ పోర్ట్‌ఫోలియో ద్వారా వ్యాపార అవసరాలకు అనుగుణంగా మద్దతు కలదన్నారు. ముఖ్యంగా టీయూ కవాచ్ అనే ప్రత్యేక భద్రతా, ధృవీకరణ కూడా ఉందన్నారు. ఇది మోసాలను తగ్గించనుందని చెప్పారు.

# నాణ్యత, నమ్మకంతో మంచి వ్యాపారం

## కటాక్ష సిల్క్స్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వనస్థలిపురం డబుల్ రోడ్డులో నూతనంగా కటాక్ష సిల్క్స్ షో రూమ్ ప్రారంభమయింది. షో రూమ్ ప్రారంభోత్సవానికి ప్రముఖ యాంకర్ సుమ, స్థానిక ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రె డ్డి ముఖ్య అతిథిగా హాజరై షో రూమ్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వస్త్ర ప్రియులకు నాణ్యమైన వస్త్రాలు అందుబాటు ధరల్లో ఉంచాలని సూచించారు. నాణ్యత, నమ్మకంతో మంచి వ్యాపారం సాగుతుందని ఆ దిశగా కటాక్ష సిల్క్స్ వినియోగదారుల మన్ననలు పొంది పేరు ప్రతిష్టలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రావు, వనస్థలిపురం మాజీ కార్పోరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి, వనస్థలిపురం సి.ఐ శ్రీనివాస్‌రావు, సీనియర్ నాయకులు ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్, మాజీ కార్పోరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న, సీనియర్ నాయకులు భాస్కర్ సాగర్, నిర్వాహకులు నర్సింహ్మా సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: గౌతంనగర్ డివిజన్ పరిధిలోని మల్లికార్జున్ నగర్ మల్లన్న దేవాలయం, న్యూ మిర్జాలగూడలోని హనుమాన్ దేవాలయంలో హనుమాన్ జయంతి వేడుకలు గురువారం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆల యంలో ప్రత్యేక పూజలు,హోమాలతో పాటు, అభిషేకాలు నిర్వహించారు. ప్రత్యేక పూజా కార్యక్రమంలో గౌతంనగర్ డివిజన్ కార్పొరేట ర్ మేకల సునీత రాముయాదవ్ హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులకు హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు.



రాత్రి కురిసిన వర్షాలకు చంపాపేట డివిజన్ పరిధిలోని పలు దుకాణంలోకి,కాలనీలోకి వర్షపునీరు చేరడం జరిగింది. ఇట్టి విషయం తెలు సుకున్న ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పలుప్రాంతాల్లో పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా సెల్లార్ లో ఉన్న దుకాణాల్లో పలు ల్యాప్ టాప్‌లు తదితర వస్తువులు వర్షానికి తడవడం జరిగింది. సమస్య తీవ్రతలు స్థానిక ఏం.ఆర్.ఓ.దృష్టికి తీసుకువెళ్లి న్యాయం జరిగేలా కృషి చేస్తానని బాధితులకు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి హామీ ఇచ్చారు. కర్మన్ ఘాట్ , మేజర్ న్యూస్

సూర్య
www.suryaa.com

23 - 5 - 2025 శుక్రవారం

# ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి చేసిన ఇద్దరినీ అరెస్ట్ చేసిన మియాపూర్ పోలీసులు





మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ ఆల్విన్ చౌరస్తాలో ఆర్టీసీ సిటీ బస్ డ్రైవర్పై ఓ వ్యక్తి దాడికి యత్నించిన ఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఈ మేరకు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సింగారవు రాంబాబు ఆర్టీసీ లో బస్ డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. కాగా ఈ నెల 19 నాడు సోమవారం మియాపూర్ ఆల్విన్ చౌరస్తా వద్ద ఆర్టీసీ బస్ డ్రైవర్‌పై షైక్ షాబాజ్,మహమ్మద్ జహంగీర్ దాడికి యత్నించారు. కాచిగూడ నుంచి పటాన్ చెరుకు ఆర్టీసీ సిటీ బస్సు వెళ్తున్న క్రమంలో ఈ ఘటన జరిగింది. తన ట్రాన్స్‌పోర్ట్ ఆటోకు దారి ఇవ్వడం లేదంటూ బస్సును ఆపి డ్రైవర్ ఫోన్ లాక్కొని ఆటో డ్రైవర్ దాడికి యత్నించాడు. ఈ క్రమంలో బస్ డ్రైవర్ మియాపూర్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టి బస్ డ్రైవర్ మీద దాడికి పాల్పడిన వారిని అరెస్ట్ చేసి రేమండ్ కు తరలించారు.

# ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్‌లో... ప్రతి గురువారం ఫాగింగ్

### కార్పొరేటర్ ప్రేమ్ కుమార్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: దోమల నివారణ పై ప్రత్యేక దృష్టి సారించాలని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్ సూచించారు. గురువారం డివిజన్ పరిధిలోని పివీఎన్ కాలనీలో కార్పొరేటర్, ఎంటామాలజీ విభా గంతో కలిసి దోమల నివారణకు చేపట్టిన ఫాగింగ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ లో ప్రతి గురువారం ఫాగింగ్ చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏంటమలాజీ విభాగం సూపర్వైజర్ నజీర్, సిబ్బంది పాల్గొన్నారు



హనుమాన్ జయంతిని పురస్కరించుకొని జూబ్లీహిల్స్ డివిజన్ రోడ్ నెంబర్ 2 బంజారాహిల్స్ ఎల్వి ప్రసాద్ ఐ హాస్పిటల్ సమీపంలో లో గల శ్రీశ్రీశ్రీ హనుమాన్ దేవాలయంలో పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు పొందిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి పి విజయ రెడ్డి. **జూబ్లీహిల్స్/ మేజర్ న్యూస్** .....



# హిందువుల ఐక్యత...హనుమాన్ శోభాయాత్ర



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 22):హిందువుల ఐక్యతకు నిదర్శనంగా హనుమాన్ జన్మోత్సవ శోభాయాత్ర శ్రీ పంచముఖి హనుమాన్ వ్యాయామశాల కమిటీ ఆధ్వర్యంలో గురువారం మామిడిపల్లి శ్రీ దాసాంజనేయ స్వామి ఆలయం నుండి వైభవంగా కొనసాగింది. హనుమాన్ శోభ యాత్రలో రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం ఇన్చార్జి అందేలా శ్రీరాములుయాదవ్, ఎడ్ల కృష్ణారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని శోభ యాత్రను ప్రారంభించారు. హనుమాన్ శోభ యాత్ర ప్రారంభానికి ముందు శ్రీ పంచముఖి హనుమాన్ వ్యాయామశాలి కమిటీ ఆధ్వర్యంలో మామిడిపల్లి శ్రీ దాసాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, హనుమాన్ చాలీసా పారాయణం చేసి హిందూ బంధువులు ర్యాలీని నిర్వహించారు.హనుమాన్ జన్మోత్సవం సందర్భంగా హనుమాన్ శోభాయాత్రకు హిందూ బంధువులు కాషాయ జెండాలు ప్రదర్శిస్తూ జైశ్రీరామ్, జై హనుమాన్, భారత్ మాతాకీ జై అనే నినాదాలతో డీజే ఆట పాటలకు నృత్యాలు చేస్తూ హనుమాన్ భక్తులు హోరెత్తించారు. అడుగడుగునా కుల మతాలకు అతీతంగా హనుమాన్ భక్తులు హనుమాన్ జన్మోత్సవ ర్యాలీలో పాల్గొని ఘన స్వాగతం పలికారు. కాషాయ జెండాలు, తోరణాలు, ప్లెక్సీల అలంకరణ శోభ యాత్రకు

## ఘనంగా హనుమాన్ జన్మోత్సవ ర్యాలీ



హిందూ బంధువుల జోష్ తో సందడి నెలకొంది. హనుమాన్ జన్మోత్సవ ర్యాలీ మామిడిపల్లి నుండి ప్రారంభమై జల్ పల్లి, శ్రీరామ కాలనీ, వాంబే కాలనీ, పహాడీ షరీఫ్, రంగనాయకుల కాలనీ, దేవేందర్ కాలనీ మీదుగా మామిడిపల్లి శ్రీ దాసాంజనేయ స్వామి ఆలయం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా హనుమాన్ వ్యాయామశాల కమిటీ సభ్యులు మాట్లాడుతూ. హిందుత్వంపై జరుగుతున్న దాడులను ప్రతి హిందువు తిప్పి కొట్టాలని అన్నారు. దేశ భద్రత, సమగ్రతకు ఏకైక మార్గం హిందువుల ఐక్యతే అని అన్నారు. సనాతన ధర్మం, హిందు దేవాలయాల పరిరక్షణ ప్రతి ఒక్కరి హిందువుల బాధ్యత అని గుర్తు చేశారు. హనుమాన్ జన్మోత్సవ ర్యాలీలో యాతం పవన్ కుమార్ యాదవ్, చుక్క శివకుమార్, నిమ్మల నరేందర్ గౌడ్, ఎడ్ల వాసుదేవా రెడ్డి, విశ్వనాథ్ గౌడ్, ఈరంకి సందీప్ గౌడ్, మద్ది జగదీశ్వర్ రెడ్డి, లిక్కి విజేందర్ రెడ్డి, గొరిగే మల్లేష్, సురేష్, శ్రీకాంత్ గౌడ్, ఏనగండ్ల శ్రీధర్ గౌడ్, గౌర మురళి కృష్ణ, కే లక్ష్మీనారాయణ, పల్లపు శంకర్, షేర్ సింగ్ యోగి, లాల్ సతీష్ గౌడ్, శాంత్ కుమార్, నందీశ్వర్, హిందూ బంధువులు పాల్గొని జయప్రదం చేశారు.

# ప్రసాదం పంపిణీ



త్యాగరాయ గానసభ ప్రాంగణం లోని ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద గానసభ నిర్వాహకులు కళా జనార్ధన మూర్తి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ; ప్రసాద వితరణ చేశారు. : ముషీరాబాద్ మేజర్ న్యూస్

## జలమండలిలో ఘనంగా భాగ్యరెడ్డి వర్మ జయంతి



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):ప్రముఖ సంఘ సంస్కర్త భాగ్యరెడ్డి వర్మ జయంతి కార్యక్రమాన్ని గురువారం ఖైరతాబాద్లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎండీ అశోక్ రెడ్డి హాజరై భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆనాటి సమాజంలో పేరుకుపోయిన అసమానతలు, దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త భాగ్యరెడ్డి వర్మ అని పేర్కొన్నారు. బాలికా విద్య కోసం ఆనాడే పరితపించిన మహనీయుడన్నారు. సామాజిక దురాచారాలకు వ్యతిరేకంగా ఆయన రచయితగా, పాత్రికేయుడిగానూ పోరాడారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్లు సుదర్శన్, శ్రీధర్, ఆపరేషన్ డైరెక్టర్–1 అమరేందర్ రెడ్డి, పర్సనల్ డైరెక్టర్ మహ్మద్ అబ్దుల్ ఖాదర్, సీజీఎం, జీఎంలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ



మహేశ్వరం, మేజర్‌న్యూస్ ( మే 22): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. గురువారం మండలంలోని తుక్కుగూడ మున్సిపాలిటీ రావిరాల మూడోవార్డులో లబ్దిదారులకు ఇంటి నిర్మాణానికి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోధ పాండురంగారెడ్డి, మునగని రాజు, కోటగల్ల రాజ్‌కుమార్, కోటగల్ల రంజిత్‌కుమార్, బాల్‌రాజ్,రామస్వామి, అర్జున్,స్వామి,మధుకర్, వార్డు ఆఫీసర్లు అశోక్,మల్లేష్, మనోహర్,వినయ్, తదితరులు పాల్గొన్నారు.

# బిఎన్‌రెడ్డినగర్ శివారు కాలనీల డ్రైనేజీ సమస్యను పరిష్కరించండి

- నిధులు మంజూరైనా పనులు ప్రారంభం కాకపోవడం పట్ల కాలనీల వాసుల ఆగ్రహం
- పన్నులు వసూలు చేస్తారు సదుపాయాలు కల్పించరా
- పనులు ప్రాంంభించకుంటే నిరవధిక నిరహార దీక్ష చేపడతాం
- బృందావన్ మెడోస్ వెల్ఫేర్ అసోసియేషన్ వెల్లడి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధి శివారుకాలనీలలో నెలకొన్న డ్రైనేజీ సమస్య పరిష్కారం కోసం నిధులు మంజురు అయ్యాయి కానీ పనులు ప్రారంభం కావడం లేదు. డ్రైనేజీ నిర్మాణం కోసం అన్ని డిపార్ట్మెంట్స్ నుంచి అన్ని రకాల అప్రూవల్స్, కావాల్సిన లెటర్స్ వచ్చాయి. డ్రైనేజీ పైప్ లైన్ నిర్మాణం కోసం స్థానిక రైతులు వాళ్ల భూమి తో పాటు ఎన్.ఓ.సి కూడా ఇచ్చారు ఈ విషయం అన్ని సామాజిక మాధ్యమాల ద్వారా వెలుగులోకి వచ్చింది. అయినా కూడా అధికారులు పనులు ప్రారంభించకపోవడం పట్ల కాలనీల వాసులు ఆంధోళన వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీ నిర్మాణానికి నిధులు మంజురు కావడం, ఎలాంటి అభ్యంతరాలు లేకున్నా కూడా పనులు ఎందుకు ప్రారంభించడం లేదో అర్ధం కావడలం లేదని కాలనీల వాసులు వాపోతున్నారు. పైప్ లైన్ నిర్మాణానికి పైపులు కూడా కాలనీకి తెచ్చి వేశారు కానీ పనులు ప్రారంభించడం లేదని, తద్వారా వచ్చిన నిధులు ఇతరులకు బదిలీ అయ్యే అవకాశం ఉంటుందని, పనులు ప్రారంభం కాకపోవడం లో రాజకీయ కుట్ర ఉందేమోనని, తమకు రాజకీయాలు వద్దని, తమకు కాలనీ అభివృద్ధి, ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయలు అవసరమని అందుకోసం అధికారులు స్పందించి బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని బృందావన్‌మెడోస్, జక్కిడినగర్, జక్కిడి రామస్వామి కాలనీ, సౌభాగ్యనగర్ , శ్రీనివాసపురం కాలనీల వాసుల ప్రధాన సమస్య అయిన డ్రైనేజీ సమస్య కోసం మంజూరైన పనులను ప్రారంభించాలని లేని పక్షంలో శనివారం ఉదయం నుంచి నిరవధిక నిరహారదీక్షలకు కూర్చుంటామని బందావన్‌మిడోస్ కాలనీ అధ్యక్షులు శశికాంత్, సౌభాగ్యనగర్ కాలనీ అధ్యక్షులు నందకిషోర్, కాలనీల వాసులు పేర్కొన్నారు.

# బిజెపి ప్రభుత్వం హింసనే నమ్ముతుందా...?

**సమాజ్‌వాది పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రొఫెసర్ ఎస్ సింహాద్రి**

కాప్రా, మేజర్ న్యూస్: హింస ద్వారానే దేశంలో శాంతి నెలకొల్పుతామని కేంద్ర ప్రభుత్వం భావించడం దురదృష్టకరమని సమాజ్వాది పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎస్ సింహాద్రి అన్నారు.హింస అణచివేతలు దేశ అభివృద్ధికి తోడ్పడవు. ప్రజల్లో భయం నింపడం రాజ్యాంగ చైతన్యానికి విరుద్ధమన్నారు. మేము చర్చలకు సిద్ధంగా ఉన్నాం అని మావోయిస్టు పార్టీ ప్రకటించడంలో, ప్రజాస్వామ్య స్ఫృహను గుర్తించడంలో కేంద్ర ప్రభుత్వం ఫెయిల్ అవుతుందా అని ఆయన ప్రశ్నించారు. దీర్ఘకాలికంగా జరుగుతున్న పోరాటాన్ని ప్రజాస్వామ్య చైతన్యం వైపు తీసుకువచ్చే అవకాశాన్ని బిజెపి ప్రభుత్వం అంగీ కరించడం లేదన్నారు. అందుకే పెద్ద ఎత్తున నాయకులను చంపేస్తున్న స్థితి మనకు కనబడుతుం దని, ఇది దురదృష్టకరమ న్నారు. సమాజ్వాది పార్టీ హింసను వ్యతిరేకిస్తుందని తెలిపారు. ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారని,ప్రభుత్వం హింస ద్వారానే అభివృద్ధి అనే నినాదం తీసుకు వస్తుందన్నారు. అందువల్లనే కేంద్ర ప్రభుత్వం అదేవిధంగా బిజెపి నాయకత్వం భారత పౌరులపైనే హింస, విద్వేషం, కేసులు, జైళ్ళు బుల్డోజర్లు, ఎన్కౌంటర్ల పాలన సాగిస్తుం దని తెలిపారు.ఎటు చూసినా తీవ్ర అలజడితో పాలన సాగు తుందని, ఇది రాజ్యాంగాన్ని అతిక్రమించడమే అవుతుంద న్నారు. ప్రజాస్వామ్యం పట్ల ఏ మాత్రం గౌరవం లేదని బిజెపి నాయకత్వం చెప్పకనే చెబు తుం దన్నారు. ఇలాంటి ఎజెండాతో కార్పొరేట్ శక్తులను సంతోష పెట్టవచ్చు, కానీ ప్రజలను, ఉద్యమ కారులను మభ్య పెట్టలే రన్నారు. ఉద్యమ కారులు ప్రజాసౌమ్య స్ఫృహను బలోపేతం చేయడానికి ప్రభు త్వాలను ప్రశ్నిస్తూ ఉండా లన్నారు. రాజ్యాంగ స్ఫృహలో భాగంగా సామాజిక చైతన్యాన్ని ముందుకు తీసుకుపోవాలని, మతోన్మాద, కార్పొరేట్ వర్గాల అండతో హింసతో కూడిన ప్రజా వ్యతిరేక బిజెపి ప్రభుత్వాన్ని ప్రశ్ని ద్దామని, ఉద్యమ ప్రజాస్వామిక శక్తులు ఐక్యంగా పోరాడాలని సింహాద్రి పిలుపు నిచ్చారు.



# కేంద్రం ఆపరేషన్ కగర్‌ను వెంటనే రద్దు చేయాలి

**-మావోయిస్టులను కాల్చి చంపడాన్ని ఖండిస్తున్నాం -మావోయిస్టులు చర్చలకు సిద్ధంగా ఉన్నా వారితో కేంద్ర బీజేపీ సర్కార్ చర్చలు ఎందుకు జరుపట్లేదు.**

**-వెంటనే మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి -టీపీవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నగేష్ సతీష్ కుమార్ రాష్ట్ర కార్యదర్శి మట్టే ప్రసన్న కుమార్**




కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కేంద్ర బిజెపి ప్రభుత్వం ఆపరేషన్ కగర్ ను వెంటనే రద్దు చెయ్యాలని మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ యూత్ ఫెడరేషన్ (టీపీవైఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు నగేష్ సతీష్ కుమార్ రాష్ట్ర కార్యదర్శి మట్టే ప్రసన్న కుమార్ కేంద్రాన్ని కోరారు. వారు మాట్లాడుతూ అడవిలో ఉన్న ఖనిజ సంపదని బహుళ జాతి కంపెనీల కార్పొరేట్లకు దోచిపెట్టడం కోసమే ఆపరేషన్ కగర్ పేరుతో అడవుల్లో ఉండే మావోయిస్టులను, అక్కడే స్థిరనివాసంగా ఉన్నటువంటి ఆదివాసీ, గిరిజన ప్రజలను అడవుల నుండి వెళ్లగొట్టడానికే కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుంది అని అన్నారు. మన దేశ పౌరులను మనమే చంపేసుకోనే కేంద్ర ప్రభుత్వ క్రూర స్వభావాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. మావోయిస్టులతో చర్చలకు తెలంగాణ ప్రభుత్వం సుముఖంగా ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఎవరి ప్రయోజనాలను కాపాడటం కోసం వారితో శాంతి చర్చలు చెయ్యడానికి ఎందుకు సిద్ధంగా లేదని ప్రశ్నించారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా పదే పదే వారి సమావేశాల్లో 2026 వరకు మావోయిస్టులను అంతం చేస్తానని చెబుతున్నారు. అదే పట్టుదలతో దేశంలో ఉండే పేదరికాన్ని, కుల నిర్మూలనాన్ని తరిమికొట్టేందుకు షా ఏమాత్రం ప్రయత్నాలు చెయ్యకపోవడం దేశ ప్రజల దురదృష్టకరమన్నారు. ఒకవైపు మావోయిస్టులు శాంతి చర్చలకు మేము సిద్ధంగా ఉన్నామని అనేకసార్లు విజ్ఞప్తులు చేసిన కేంద్ర బిజెపి సర్కార్ మూర?ంగా ప్రవర్తించడం ప్రజాస్వామ్యంలో మంచి పరిణామం కాదని అన్నారు. మావోయిస్టులతో శాంతి చర్చల కోసం జాతీయ రాజకీయ పార్టీలు, మేధావులు, సామాజికవేత్తలు, ఎన్ని విజ్ఞప్తులు చేసినా కేంద్రం ఎందుకు తీరు మార్చుకోవట్లేదని అన్నారు. మానవత్వ కోణంలో ఆలోచించి వెంటనే కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో చర్చలు జరిపి ఈ నరమేధానికి స్వస్తి పలకాలని దేశంలో ఆదివాసీలు, గిరిజనులు నివసిస్తున్న ప్రదేశాల్లో శాంతిని నెలకొల్పాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు.

# వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు

**లక్ష తమలపాకుల సహస్ర నామ అర్చనలో పాల్గొన్న సీనియర్ జర్నలిస్టు కట్టెల నర్సింగ్ రావు పటేల్**



నల్లకుంట, మేజర్ న్యూస్: హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం నల్లకుంట, న్యూ నల్లకుంట, విద్యానగర్ తదితర ప్రాంతాలలోని హనుమాన్ దేవాలయాలలో ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో పలు విశేష పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా న్యూ నల్లకుంట లోని శ్రీ సీతారామంజనేయ సరస్వతి దేవాలయంలో ప్రధాన అర్చకులు అప్పారావు పర్యవేక్షణలో వేద పండితులు పలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఉదయం సంప్రదాయ బద్ధంగా స్వామి వారికి విశేష అభిషేకాలు జరిపారు.అనంతరం వేదమంత్రాలతో లక్ష తమలపాకులతో సహస్రనామ అర్చనలు నిర్వహించారు.సీనియర్ జర్నలిస్టు కట్టెల నర్సింగ్ రావు పటేల్ లక్ష తమలపాకుల సహస్రనామ అర్చన కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని ఆరాధించారు.

# జిహెచ్‌ఎంసి స్టాండింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్




కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :గురువారం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్టాండింగ్ కమిటీ సమావేశంలో హస్తినపురం డివిజన్ కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్ పాల్గొన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో నెలకొన్న వివిధ సమస్యలపై మాట్లాడారు. ముఖ్యంగా సాగర్ రింగ్ రోడ్డు నుండి గుర్రం గూడా వరకు ఫ్లైఓవర్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కోరడం జరిగింది. అదేవిధంగా టీకేఆర్ కమాన్ నుండి మందమల్లమ్మ చౌరస్తా వరకు నిర్మించ తలపెట్టిన ఫ్లైఓవర్ పనుల గురించి త్వరితగతిన పనులు ప్రారంభించాలని, అదేవిధంగా హస్తినాపురం టీకేఆర్ ఆర్చ్ నుండి టీకేఆర్ కాలేజ్ వరకు టికేఆర్ రోడ్ నుండి సాగర్ రోడ్ వరకు ఉన్న జడ్పీ రోడ్డును విస్తరణ వంటి పలు సమస్యలను సమావేశంలో వివరించారు. త్వరలోనే వీటికి సంబంధించిన నివేదికలు అందజేస్తామని సంబంధిత అధికారులు తెలిపారని కార్పొరేటర్ తెలిపారు.


# కాలనీలు,ఆలయాలకు ముఖ ద్వారాలు ఎంతో అవసరం

**బిఎన్‌రెడ్డినగర్ బిఆర్ఎస్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని మారుతినగర్ కాలనీలో నెలకొల్పిన శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం ముఖ ద్వారం ను బి.ఆర్.ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. కాలనీకి ముఖ ద్వారం ఎంతో అవసరమని, అందులో భాగంగా కాలనీలో ఉన్న దేవాలయానికి కూడా ముఖ ద్వారాలు అవసరమని ఈ సందర్భంగా అరవింద్‌రెడ్డి తెలిపారు. నగర శివారు ప్రాంతమైన బిఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లో రోజుకు రోజుకు కాలనీలు, జనాభా పెరుగుతుందని పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కాలనీలకు, ఆలయాలకు ముఖ ద్వారాలు అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ సెక్రటరీ వెంకట్‌రెడ్డి, అర్చకులు ఈశ్వర్‌శర్మ, డి. శ్రీనివాస్, రాంబాబు, రంగారావు, శ్రీకాంత్‌గుప్తా, రవివర్మ, రవికిరణ్‌సింగ్, చిదంబరం, సంపత్‌కుమార్, హరిబాబు, వైదేహినగర్ నార్త్ కాలనీ అధ్యక్షులు పోగుల రాంబాబు, కొత్త భాస్కర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ రక్షణరంగ సిబ్బందికి ఎల్‌పీయూ వంద శాతం స్కాలర్‌షిప్




హైదరాబాద్, మేజర్ న్యూస్ : దేశ సేవలో నిరంతరం శ్రమిస్తున్న సాయుధ బలగాల సిబ్బందికి లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ (ఎల్‌పీయూ) అండగా నిలిచింది. 22 లక్షల మంది రక్షణ, పారా మిలటరీ సిబ్బందికి పూర్తి ట్యూషన్ ఫీజు మినహాయింపు ప్రకటించింది. “జై జవాన్ స్కాలర్‌షిప్” పేరిట అందిస్తున్న ఈ పథకం కింద ఎల్‌పీయూ ఆన్‌లైన్ విధానంలో అందించే అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులకు వంద శాతం స్కాలర్‌షిప్ పొందవచ్చు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రైవేట్ స్కాలర్‌షిప్ పథకంగా నిలుస్తున్న ఈ పథకాన్ని ఎల్‌పీయూ వ్యవస్థాపక ఛాన్సలర్, రాజ్యసభ సభ్యులు డాక్టర్ అశోక్ కుమార్ మిట్టల్ ప్రకటించారు.

# భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆది హిందూ సోషల్ సర్వీస్ లీగ్




రవీంద్రభారతి, మేజర్‌న్యూస్: గురువారం రవీంద్రభారతి మెయిన్ హాలులో సంఘ సంస్కర్త భాగ్యరెడ్డి వర్మ 137వ జయంతి ఘనంగా జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ విప్లవ గాయకుడు గద్దర్ కుమార్తె వెన్నెల హాజరయ్యారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులచే సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను విశేషంగా ఆకర్షించాయి.ఎన్. క్షితిజ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ కమిషనర్, భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డా. మామిడి హరికృష్ణ, ఆది హిందూ సోషల్ సర్వీస్ లీగ్ అధ్యక్షులు డా. రాహుల్ అమోలక్ శాస్త్రి పాల్గొన్నారు. ఈకార్యక్రమం అద్భుతంగా జరగడానికి కారణమైన ఉత్సవ నిర్వహణ కమిటీ ఎంతో కృషి చేసింది. ఈ కమిటీ అధ్యక్షులు డా. రాహుల్ అమోలక్ శాస్త్రి, కార్యనిర్వాహక అధ్యక్షులు పి. బాలనర్సింహ్మా, మేనేజింగ్ ట్రస్టీ బి.ఎన్. జ్ఞానప్రకాశ్, ఉపాధ్యక్షులు డి. బాలనర్సింహ్మా, ఉపాధ్యక్షుడు బి. సత్యనారాయణ రావు, కోశాధికారి జి.రేణుక, కార్యదర్శి మాదరి అజయ్ గౌతమ్, సహాయ కార్యదర్శి మాదరి శ్రీలత గౌతమ్, సంయుక్త కార్యదర్శి డా.కె.ఆర్. ఘనశ్యామ్‌లు కార్యక్రమం విజయవంతానికి ఎంతో కృషి చేశారు. **భాగ్యరెడ్డి వర్మ విశేషాలు:** భాగ్య రెడ్డి వర్మ 22 మే 1888న జన్మించిన మాదరి బాగయ్య ఒక భారతీయ రాజకీయ నాయకుడు, సామాజిక సంస్కర్త. హైదరాబాద్ రాష్ట్రంలో అంటరానితనానికి వ్యతిరేకంగా వాదించడంలో, జోగిని, దేవదాసి వ్యవస్థల నిర్మూలనకు ఆయన ప్రసిద్ధి చెందారు. ఆయన 1912 లో హైదరాబాద్ ప్రాంతంలో ఆది-హిందూ ఉద్యమాన్ని ప్రారంభించారు. 1924లో ఆది-హిందూ సోషల్ సర్వీస్ లీగ్‌ను స్థాపించారు, ఇది నిజాం యొక్క హైదరాబాద్ (ఆధునిక తెలంగాణ ) లో అణగారిన వర్గాలకు సామాజిక సంస్కరణను ప్రోత్సహించింది. బిఆర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే వంటి వ్యక్తుల నుండి ప్రేరణ పొందిన వర్మ, అగ్ర కులాల వివక్షకు వ్యతిరేకంగా తన ఉద్యమాన్ని ప్రారంభించారు. చివరికి, దళితులలో అవగాహన తీసుకురావడానికి ఆది హిందూ అనే సామాజిక సంస్థను స్థాపించాడు.1917లో విజయవాడలో జరిగిన ఒక సమావేశంలో ప్రథమ ఆంధ్ర - ఆది హిందూ సమావేశం జరిగింది. అదే సంవత్సరం, కలకత్తాలో జరిగిన 'అఖిల భారత హిందూ' రౌండ్ టేబుల్ సమావేశంలో వర్మ ప్రసంగం మహాత్మాగాంధీ దృష్టిని ఆకర్షించింది .1931లో నిజాం ప్రభుత్వం వర్మ డిమాండ్లతో ఏకీభవించడానికి ముందుకు వచ్చి సార్వత్రిక ఎన్నికలలో దళితులను ఆది హిందువులుగా నమోదు చేసింది. నిజాం ఉస్మాన్ అలీ ఖాన్, అసఫ్‌జా వర్మ సామాజిక సేవను ప్రశంసించారు. దానిని అవార్డుతో గుర్తించారు. 1906-1933 మధ్య హైదరాబాద్ సంస్థానంలో 26 దళిత బాలికల పాఠశాలలను స్థాపించి, వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేశారు. ఇందులో భాగంగానే 1917లో నిర్వహించిన ఆది ఆంధ్ర సభలో భాగ్యరెడ్డి వర్మ అధ్యక్షోపన్యాసం చేయడం చారిత్రాత్మకం. భాగ్యరెడ్డి వర్మ స్థాపించిన భాగ్యనగర్ అనే పత్రికలో సాహిత్యంలో తొలిసారిగా తాను రాసిన నవల వెట్టి మాదిగ సాహిత్యాన్ని తానే తొలిసారి ప్రచురించాడు. ఆ తరువాత 1913లో ఆర్య సమాజ్ వార్షిక సదస్సులో ఆయన సమాజానికి చేసిన సేవలకు గుర్తింపుగా వర్మ అన్న బిరుదును ప్రధానం చేశారు. దాంతో ఆయన భాగ్యరెడ్డి వర్మగా గుర్తింపు పొందారు. ఆయన 18 సంవత్సరాల వయసులో లక్ష్మీదేవిని వివాహం చేసుకున్నారు. ఎం. అజయ్ గౌతమ్ ఆయన మనవడు, ఆది-హిందూ సోషల్ సర్వీస్ లీగ్ కార్యదర్శిగా పనిచేస్తున్నారు.ఆయన కుటుంబం దళిత, మాల కులానికి చెందినది. ఆయన అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడి, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన ప్రముఖ సామాజిక సంస్కర్త, దళిత పిల్లల కోసం అనేక పాఠశాలలను స్థాపించారు. జోగినీ, దేవదాసి వ్యవస్థల వంటి సామాజిక దురాచారాలకు వ్యతిరేకంగా ప్రచారం చేశారు. భాగ్యరెడ్డి వర్మ 1939 ఫిబ్రవరి 18న క్షయ వ్యాధితో హైదరాబాద్‌లో మరణించారు.

# ఎస్పీ బాలు పాటలు




ముషీరాబాద్ మేజర్ న్యూస్ :త్యాగరాయగానసభలో 12గం.లు ఎస్పీ సినీగీతాల విభావరి జరిగింది.పీవీ(పద్దు వెంకట్) కల్చరల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఈ రికార్డు ప్రోగ్రామ్ జరిగింది.నాగశ్రీ మాలతి చైతన్య స్వప్న ప్రశాం సుమతి పాటలను ఆలపించారు.హీరో సుమన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.సురేంద్ర నాగమణి వ్యాఖ్యానము అందించారు.బింగి నరేందర్ గౌడ్ పీవీ ని అభినందించారు.

# భ్యాగ్యరెడ్డి వర్మ స్పూర్తిని ప్రతి ఒక్కరూ ఆచరించాలి

## : భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన కమీషనర్ ఆర్.వి.కర్ణన్



హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):భాగ్యరెడ్డి వర్మ స్పూర్తిని ప్రతిఒక్కరూ ఆచరించాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్ అన్నారు. స్వర్గీయ భాగ్యరెడ్డి వర్మ 137వ జయంతిని పురస్కరించుకొని గురువారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... భాగ్యరెడ్డి వర్మ అణగారిన వర్గాల అభ్యున్నతికి ఎనలేని సేవలు చేశారని, బాలికల విద్య కోసం పాఠశాలలు నెలకొల్పిన మహనీయుడు అని అన్నారు. ఆయన బాల్య వివాహాలు అరికట్టడం, బాలికల విద్య, మద్యనిషేధం లాంటి అనేక కార్యక్రమాల పై ప్రజలను చైతన్యవంతం చేశారని, ఆయన సేవలు ప్రజలకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ హేమంత్ సహదేవ్ రావు, అడిషనల్ కమిషనర్ లు వేణు గోపాల్, గీతా రాధిక, యాదగిరి రావు, అడిషనల్ సిసిపి వెంకన్న, అకౌంట్ ఎగ్జామినర్ వెంకటేశ్వర్ రెడ్డి, సిపిఆర్ఓ మహమ్మద్ మూర్తుజా తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వమే నన్ను కాపాడాలి

## • ఆరెంజ్ ఆస్పత్రిని నాకు కాకుండా చేస్తున్నారు • ఆస్పత్రి భాగస్వామి డాక్టర్ నరేష్

హయత్ నగర్, మేజర్ న్యూస్: ఎల్బీనగర్ ఆరంజ్ హాస్పిటల్ ని నాకు కాకుండా చేస్తున్నారు, మిగతా భాగస్వాములు ఫోటోలు పన్నుతున్నారు, రాష్ట్ర ప్రభుత్వమే నన్ను కాపాడాలి అని ఆరంజ్ హాస్పిటల్ భాగస్వామి డాక్టర్ నరేష్ అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడుతూ అనే వ్యక్తి తనను మోసగించాడని , రూ.9 కోట్లు పెట్టుబడి పెట్టించి నిలువునా ముంచాడని విలపించాడు. ఆరెంజ్ హాస్పిటల్ను తనకు కాకుండా చేసేందుకు కార్తీక్ విశ్వప్రయత్నాలు చేస్తున్నాడని ఆరోపించారు. తన దగ్గరకు అనిల్, కార్తీక్, ప్రశాంత్ అనే ముగ్గురు వ్యక్తులు వచ్చి హాస్పిటల్ పెట్టించారని, అయితే కార్తీక్ అఘాయిత్యాలు అసాధారణంగా ఉన్నాయన్నారు. అటు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, ఇటు పోలీస్ శాఖను ఏకకాలంలో తప్పుదోవ పట్టిస్తున్నారని డాక్టర్ నరేశ్ విమర్శించారు. చైనా సర్టిఫికేట్లతో డాక్టరుగా చలామణీ అవుతూ ఎంఎల్సీ కేసులలో కోర్టులలో తీర్పు కూడా చెబుతున్నాడని ఆరోపణలు చేశారు. తమ హాస్పిటల్పై కన్నేసిన కార్తీక్, ఇప్పుడు ఏకంగా తన భార్య పేరిట ఉన్న స్థలాన్ని కూడా కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నాడని తెలిపారు. వేధింపులు తాళలేక




పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యకు యత్నించానని, పోలీసులు కాపాడారని చెప్పాడు. అంతేగాక కత్తులతో బెదిరింపులకు పాల్పడుతున్నాడని, తన భార్యాబిడ్డలను చంపుతానంటున్నాడని తెలిపారు. ప్రశ్నిస్తే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెడుతున్నాడన్నారు. రాష్ట్ర ప్రభుత్వమే తనను కాపాడాలని కోరారు.

# మానవ హక్కుల కమిటీ జిల్లా అధ్యక్షునిగా కరుణాకర్ నియామకం



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : జాతీయ మానవ హక్కుల కమిటీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా బురుజుకింది కరుణాకర్ నియమితులయ్యారు. కమిటీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ యాసీన్, రాష్ట్ర కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిల ఆదేశాల మేరకు ఆయనను నియమించినట్లు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కరుణాకర్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షుడిగా నియమించిన జాతీయ కమిటీ నమ్మకాన్ని మమ్ము చేయకుండా ముందుకు సాగుతానన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్రి మహిపాల్ , రాష్ట్ర కో కన్వీనర్ ప్రవీణ్ రెడ్డి, సంగారెడ్డి జిల్లా చైర్మన్ వినయ్ పవర్, విష్ణువర్ధన్ రెడ్డి, సత్యనారాయణ, రాజు, నరసింహాలు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఎల్.బి. నగర్ జోన్ ఇన్‌ఛార్జ్,
సరూర్‌నగర్ మునిసిపాలిటీ రిపోర్టర్లు
ఆసక్తిగల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్: నాగభూషణం, హెచ్.ఆర్.
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072